క్లుప్తంగా

పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి



ఎల్లారెడ్డి: అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన పేదలతో కలిసి తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు మోతిరాం నాయక్, కృష్ణ, లక్ష్మణ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

సదాశివనగర్: విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజ్మల్ ఖాన్, ఎంఈవో యోసెఫ్, ప్రిన్సిపాల్స్ సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అధ్యాపకులు ప్రతాప్ కిరణ్, ప్రకాశ్, మల్లయ్య, రాజేందర్, రమేశ్, చంద్రశేఖర్, అనంత సుధాకర్, చందు, ఇస్రత్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులు కేటాయించాలి

కామారెడ్డి టౌన్: రాష్ట్ర బడ్జెట్‌లో ఈ సారి విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యను నిర్లక్ష్యం చేయొద్దని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలోఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్, నాయకులు ఎం.నవీన్, కృష్ణ, బాను ప్రసాద్, చరణ్, ప్రతీప్, రాము, బంతిలాల్ పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి భూమి విరాళం



భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన అల్లాడి పెంటయ్య, సుగుణమ్మ దంపతులు రూ. 25 లక్షలు విలువ చేసే భూమిని విరాళంగా అందజేశారు. తన తండ్రి అల్లాడి జానకి రామయ్య జ్ఞాపకార్థం 505 గజాల స్థలాన్ని గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి ఎంపీవో ప్రవీన్‌కుమార్‌కు వారు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి రాజలింగం, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, రమేషు, కారోబార్ యాదగిరి పాల్గొన్నారు.

చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలి



నాగిరెడ్డిపేట: గ్రామీణ ప్రాంతాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని జిల్లా ఐకేపీ డీపీఎం రవీందర్‌రావు సూచించారు. మండలంలోని ఆత్మకూర్‌లో చేపల పెంపకం ఏర్పాట్లను శనివారం స్త్రీనిధి రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, ఏపీఎం జగదీశ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. చేపల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు ఆయన వివరించారు. ఆయన వెంట సీసీ సుజాత, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

బాన్సువాడ టౌన్: బిచ్కుంద మండలం పెద్ద దేవడ గ్రామానికి చెందిన నర్సవ్వ అనే మహిళ శనివారం 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. చికిత్స నిమిత్తం అంబులెన్స్ ఈఎంటీ శివ కుమార్, పైలెట్ శ్రీకాంత్ నిజామాబాద్ జిల్లా ఆస్పత్రిలో ఆమెను చేర్పించారు.

రక్తదానం చేయడం ఎంతో అదృష్టం



మద్నూర్: రక్తదానం చేయడం ఎంతో అదృష్టమని మెడికల్ ఆఫీసర్ శివదాస్ పేర్కొన్నారు. మండలంలోని మేనూర్‌లో శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది భూమయ్య, సంజీవ్‌పటేల్, బీమ్‌రావ్‌పటేల్, ఆనంద్, వెన్నెల, శ్రీనివాస్, గంగాధర్, రవి, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం పాట్లు..

- సిగ్నల్స్ సమస్యతో సరిగా పని చేయని బయోమెట్రిక్ యంత్రాలు
- కొన్నిచోట్ల కనికరం చూపని పోస్టాఫీసు సిబ్బంది
- సమస్య తెలిసినా పట్టించుకోని అధికారులు



ఆసరా పింఛన్ల కోసం పోస్టాఫీసు వద్ద వేచి ఉన్న వృద్ధులు, దివ్యాంగులు

నిజాంసాగర్: వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఆసరా పేరిట పంపిణీ చేస్తున్న పింఛన్ కోసం పండుటాకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోస్టాఫీసు ద్వారా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. సిబ్బంది సకాలంలో స్పందించక పోవడంతో పింఛన్ డబ్బుల కోసం పండుటాకులు రోజంతా పోస్టాఫీసు వద్దే పడిగాపులు కాస్తున్నారు. నిజాంసాగర్ మండలంలోని తెల్గాపూర్, సింగితం గ్రామాల్లో ఇంటర్‌నెట్ సిగ్నల్స్ సరిగా రాకపోవడంతో బయోమెట్రిక్ యంత్రాలు పని చేయడం లేదు. దీంతో చేసేది ఏమీలేక ఆరు కిలోమీటర్ల దూరం వెళ్లి మరో గ్రామంలో పింఛన్ డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని గాలీపూర్, ముగ్దుంపూర్, దూప్‌సింగ్, గిర్నితాండ, మాగి, గోర్గల్, నర్సింగ్‌రావ్‌పల్లి, మంగ్లూర్ గ్రామాల్లో ఆసరా పింఛన్లు నెల నెలా సరిగా అందడం లేదు. తపాలా ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో లబ్ధిదారులు అవస్థలు పడక తప్పడంలేదు. మాగి, గోర్గల్ గ్రామాలకు చెందిన నిజాంసాగర్ వెళ్లి పింఛన్ తీసుకుంటున్నారు. సమస్య అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో 6,447 మంది నెల, నెలా ఆసరా పింఛన్లను అందుకుంటున్నారు.

ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం



ఉత్తునూర్‌లో ప్రచారం చేస్తున్న సుభాష్‌రెడ్డి



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మదన్‌మోహన్‌రావు

సదాశివనగర్: ఇందిరమ్మ రాజ్యం రావాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీసీసీ ప్రధాన కార్యదర్శి వడ్డెపల్లి సుభాష్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని సజ్యానాయక్, లక్ష్మీనాయక్, పూర్యానాయక్, యాచారం, వజ్జపల్లి తండా, ఉత్తునూర్, వజ్జపల్లి గ్రామాల్లో 'హాథ్ సే హాథ్ జోడో' పాదయాత్రలో భాగంగా ఆయన ఇంటింట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్‌రెడ్డి, నరేశ్ గౌడ్, సంతోష్ పాటిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

ఎల్లారెడ్డిరూరల్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్ రావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండలంలోని జానకంపల్లిలో పలువురు కాంగ్రెస్ చేరారు. వారికి ఆయ న కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని ఆయన పేర్కొన్నారు.

తాడ్వాయి మండలంలో..

తాడ్వాయి: మండలంలోని క్రిష్ణాజివాడి గ్రామంలో పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం రాజు, వెంకట్రాంరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



ఎల్లారెడ్డిలో పోలీసులతో మాట్లాడుతున్న పీపీ

ఎల్లారెడ్డి: చట్టాలపై పోలీసులు అవగాహన కలిగి ఉండాలని ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు పీపీ వీరయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిఫ్ కోర్టులో పోలీసులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చట్టాలలో జరుగుతున్న మార్పుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్‌తో పాటు పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

కామారెడ్డి టౌన్: కామారెడ్డి కోర్టులో శనివారం న్యాయవాదులు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

రాష్ట్రానికి కేసీఆర్ చేసిందేమీ లేదు



మద్నూర్‌లో ప్రచారం చేస్తున్న అరుణతార



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

మద్నూర్: రాష్ట్రానికి సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదని, అబద్దాల పాలనతో కుటుంబ అభివృద్ధి చేసుకుంటున్నాడని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార ఆరోపించారు. మద్నూర్‌లో ఆమె శనివారం గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ గద్దెదిగే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌కిషన్, రాజు, విఠల్, తుకారం, అనిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

రాజంపేట: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కె సరోజిని నాయకులకు సూచించారు. శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగారెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ అన్ని రంగాల వారికి అనుకూలంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పిట్ల శ్రీనివాస్, కంకణాల సిద్దరాములు, పలు గ్రామాలకు చెందిన అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నాగిరెడ్డిపేట: క్షేత్రస్థాయిలో బీజేపి బలోపేతమయ్యేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సూచించారు. నాగిరెడ్డిపేటలో శనివారం మండల స్థాయి కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూత్‌స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకుసాగాలని ఆయన పేర్కొన్నారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాపురెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మర్రి రాంరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు హన్మాండ్లు, నాయకులు పైల క్రిష్ణారెడ్డి, అనిల్ నాయక్, శ్రీకాంత్, క్రిష్ణ, గంపల వెంకన్న, కిషన్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యత

మాచారెడ్డి: బీజేపీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆ పార్టీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట బాల్‌రాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సముచిత నిధులు కేటాయించారని, వాటిని గ్రామ గ్రామాన బీజేపీ కార్యకర్తలు తీసుకువెళ్లాలని కోరారు. నాయకులు బూస సురేశ్, అంకం హారిక, గంగారం, అనిల్, బాస్కర్‌రెడ్డి, నర్సారెడ్డి, రాములు పాల్గొన్నారు.

దోమకొండ: రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం అని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకటరెడ్డి పేర్కొన్నారు. దోమకొండలో శనివారం నిర్వహించిన బీజేపీ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త మన సైనికుడిగా పని చేయాలని సూచించారు. నాయకులు చింతల రాజేష్, రవీందర్ రెడ్డి, మద్దూరు భూపాల్, రవి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, పుట్ట రమేష్, నరేందర్, జగదీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



చుక్కాపూర్‌లో మాట్లాడుతున్న బాలరాజు



రాజంపేటలో సమావేశమైన బీజేపీ నాయకులు

'కల్యాణలక్ష్మి' ఆడ పిల్లలకు వరం



కామారెడ్డిలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కామారెడ్డి రూరల్: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఆడ పిల్లలకు వరం లాంటిదని ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని 13 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట: మండలంలోని 11 మంది లబ్ధిదారులకు ఎంపీపీ లింగాల స్వరూప కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొండ హన్మండ్లు, వైస్ ఎంపీపీ దుబ్బని సావిత్రి ఎంపీటీసీలు బాల్రాజ్ గౌడ్, నర్మాల రాజు, శివాయి పల్లి సర్పంచ్ విఠల్‌రెడ్డి తహసీల్దార్ టి.శాంత తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను జెడ్పీటీసీ సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఆడబిడ్డల కుటుంబీకులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కౌశిక్ రెడ్డి, ఎంపీడీవో చిన్నారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు, సర్పంచులు నల్లపు అంజలి శ్రీనివాస్, సూర్య ప్రకాష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్: మున్సిపల్ కార్యాలయంలో 53 మంది లబ్ధిదారులకు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇందుప్రియా, బీఆర్ఎస్ నాయకుడు నిట్టు వేణుగోపాల్‌రావు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దేవేందర్, కౌన్సిలర్లు అంజల్‌రెడ్డి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బాన్సువాడ టౌన్: ఆస్పత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం కార్మికులతో కలిసి ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు సంతోష్‌గౌడ్, సురేందర్, సాయిలు, గంగాధర్, సంతోష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ నిధులతో బోరు బావుల తవ్వకం



నిజాంసాగర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించేందుకు జెడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం మండలంలోని నర్వ, బూర్గుల్, గాలీపూర్, ముగ్దుంపూర్, దూప్‌సింగ్‌తండా గ్రామాల్లో బోరు బావుల తవ్వకం పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గోర్గంటి సంగమణి, సవేరా బేగం, లక్ష్మారెడ్డి, లక్ష్మినారాయణ, చెందర్ రాథోడ్, నాయకులు రాములు, నర్సింలు, రాంచెందర్, విఠల్, అబ్దుల్ పాల్గొన్నారు.

పన్నుల వసూలుకు స్పెషల్ డ్రైవ్



పన్ను రశీదు అందిస్తున్న ఎంపీవో మహిబూబ్

బిచ్కుంద: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వంద శాతం పన్ను వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీవో మహిబూబ్ అన్నారు. శనివారం దౌల్తాపూర్ గ్రామంలో ఇంటింట తిరిగి పన్ను చెల్లించాలని కోరారు. ఇప్పటి వరకు 67 శాతం పన్నులు వసూలు చేసినట్లు తెలిపారు.

రోగనిరోధక శక్తి మాత్రల పంపిణీ



విద్యార్థులకు మాత్రలు వేస్తున్న డాక్టర్ చైతన్య

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు శనివారం రోగ నిరోధక శక్తి మాత్రలను పంపిణీ చేశారు. ఆయుర్ చైతన్యం మల్టీస్పెషాలిటీ ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ చైతన్య, హాస్టల్ వార్డెన్ పిట్ల పవన్ కుమార్, ఏఎస్ఎం స్వరూప పాల్గొన్నారు.

నీటి పొదుపు గొట్టాలు వినియోగించాలి



అడ్లూర్‌లో నీటి పొదుపు గొట్టాలతో రైతులు

కామారెడ్డి అర్బన్: రైతులు తక్కువ సాగు నీటితో వరి సాగు చేయాలని, ఇందుకోసం నీటి పొదుపు గొట్టాల పద్ధతి వినియోగించాలని పద్మపణి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా సమన్వయకర్త అమృతరాజేందర్ సూచించారు. శనివారం మండలంలోని అడ్లూర్‌లో వరిలో తడిపొడి విధానం ద్వారా అధిక దిగుబడితో పాటు తెగుళ్ల నివారణ, దోమపోటు రాకుండా చూసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సమన్వయకర్త రజిత తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏవో

గాంధారి: పంటల సస్యరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఏవో నరేష్ అన్నారు. శనివారం ఏఈవో రాజశేఖర్ రెడ్డితో కలిసి ఆయన గుర్జాల్ శివారులో వరి పంటను పరిశీలించారు.

సదాశివనగర్: వరిలో మొగి పురుగు, ఉల్లికోడు తెగులు అధికంగా ఉందని మండల వ్యవసాయాధికారి ప్రజాపతి పేర్కొన్నారు. మండలంలోని తిమ్మోజివాడి గ్రామంలో సాగు చేసిన వరి పంటను పరిశీలించి తెగులు నివారణకు పలు సూచనలు చేశారు.

నిజాంసాగర్: వరి పంటకు ఆశించిన తెగులు నివారణకు రసాయన మందులు పిచికారి చేయాలని క్లస్టర ఏఈవో మధుసూదన్ రైతులకు సూచించారు. మండలంలోని నర్వ, హసన్‌పల్లి గ్రామాల్లోని పంటలను ఆయన పరిశీలించారు.

సాదాసీదాగా సామాజిక తనిఖీ ప్రజావేదిక



మాచారెడ్డి: మండలంలోని పలు గ్రామాల్లో పదమూడో విడత ఉపాధి పనులకు సంబంధించి శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ప్రజావేదిక సాదాసీదాగా నిర్వహించి మమ అనిపించారు. పల్లె ప్రకృతివనం, నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్, కూలీల పనిదినాలు, హాజరు విషయాలపై ప్రజావేదికలో వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయన్న, ఎంపీపీ నర్సింగ్‌రావ్, ఏపీడీ రాంనారాయణ, ఎంపీడీవో బాలక్రిష్ణ, సీనియర్ అసిస్టెంట్ ప్రమోద్‌కుమార్, వైస్ ఎంపీపీ నర్సింహారెడ్డి, విండో చైర్మన్ పూల్‌చంద్‌నాయక్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం



■ ఘనంగా ఎల్లమ్మ ఉత్సవాలు

భిక్కనూరు: మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ ఉత్సవాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభించారు. పుట్ట ఎల్లమ్మ వద్దకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాటమయ్య స్వామి ప్రతిమను ప్రధాన వీధుల ద్వారా ఊరేగింపుగా తీసుకొచ్చారు.

■ అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం..

పిట్లం: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం, పరివార దేవతల తొమ్మిదో వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ బాన్సువాడ డివిజన్ చైర్మన్ వేణు తదితరులు పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

■ నేడు మహాదేవుని జాతర



కామారెడ్డి టౌన్: గాంధారి మండలం గుడిమెట్ మహాదేవుని గుట్టపై ఆదివారం జాతరను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పీఠాధిపతి సద్గురు మహాదేవ్ స్వామీజీ తెలిపారు. శని వారం ఆయన కామారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ జాతరలో భాగంగా అఖండ దీపారాధన, ధ్వజారోహణం, మహా రుద్రాభిషేకం, రుద్రయాగము, శివపార్వతుల కల్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

లింగంపేట: మండలంలోని లింగంపల్లి(ఖుర్దు) మైనార్టీ గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం 15 వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరాములు తెలిపారు.

ఫైలేరియా బాధితులకు వస్తువుల పంపిణీ

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో ఫైలేరియా బాధితులకు ఐదు రకాల వస్తువులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతిరెడ్డి, ఉపసర్పంచ్ యశోద, వార్డు సభ్యులు పెంటారెడ్డి పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనం పరిశీలన

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారం గ్రామంలో శనివారం ఎంపీవో రాము పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలన చేశారు. సర్పంచ్ ఓండ్ల యశోదతో కలిసి నర్సరీ, స్మశాన వాటికల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

దోమల నివారణకు చర్యలు

సదాశివనగర్: మండల కేంద్రంలో శనివారం దోమల నివారణ కోసం మందును పిచికారి చేశారు. 14 వార్డుల్లో దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

డీఎస్పీకి సన్మానం

కామారెడ్డి టౌన్/కామారెడ్డి రూరల్: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కామారెడ్డి డీఎస్పీ సురేందర్‌ను శనివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, లద్దూరి లక్ష్మిపతియాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు డీఎస్పీని సన్మానించారు.

అన్ని రంగాల్లో ముందుండాలి

రాజంపేట: విద్యార్థినులు బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడటంతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని రాజంపేట సర్పంచ్ ఆముద సౌమ్య సూచించారు. శనివారం ఆమె స్థానిక కేజీబీవీ పాఠశాలను సందర్శించారు.

రైతుబంధు సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

బిచ్కుంద: మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో శనివారం ఎంపీపీ అశోక్ పటేల్ రైతుబంధు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవో పోచయ్య, బీఆర్ఎస్ నాయకులు రాజు, మల్లికార్జున్, బస్వరాజ్ తదితరులు పాలొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని రుద్రారం గ్రామంలో ఎంపీపీ మాధవి శనివారం రైతు క్యాలెండర్లను ఆవిష్కరించారు. రైతుబంధు, బీమా తదితర సమస్యలుంటే వాటి పరిష్కారానికి ఏఈవోలను సంప్రదించాలని ఆమె రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో రవీందర్, రైతులు సాయిలు, పోచయ్య పాల్గొన్నారు.

పిట్లం: రైతు సమితి క్యాలెండర్‌ను జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు విజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో రేపటి నుంచి కంటి వెలుగు

పిట్లం: మండల కేంద్రమైన పిట్లం బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి 47 రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వేంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన ఎంపీవో బ్రహ్మంతో కలిసి కంటి వెలుగు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు.